క్లుప్తంగా

'స్వచ్ఛత సేవ'లో ఉద్యోగులంతా పాల్గొనాలి



తెనాలి అర్బన్: స్వచ్ఛత సేవా కార్యక్రమంలో ఉద్యోగులందరూ పాల్గొనాలని తెనాలి ఆర్టీసీ డిపో మేనేజర్ ఎ.రాజశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా శనివారం డిపో ఆవరణలోని పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు నెలలో మూడో శనివారం స్వచ్ఛత సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని సూచించారు. కార్యక్రమంలో పలు విభాగాల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

కంప్యూటర్ కోర్సులపై అవగాహన అవసరం



తెనాలి అర్బన్: కంప్యూటర్ కోర్సులపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని జేవీఎస్ క్రాంతి కోచింగ్ సెంటర్ డైరెక్టర్ జెట్టి విజయశేఖర్ పేర్కొన్నారు.ఎస్ఎస్ కంప్యూటర్ అకాడమి, జేవీఎస్ క్రాంతి కోచింగ్ సెంటర్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ప్రకాశం రోడ్డులో కంప్యూటర్ కోర్సులపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎంఎస్ ఆఫీసు, సీ, సీ ప్లస్ ప్లస్, జావా తదితర కోర్సుల్లో శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ కృపాచారి, డాక్టర్ అనుపమ, డాక్టర్ హిమబిందు, డాక్టర్ గిరి, శ్రీధర్, రవితేజ, ఏబినైజర్, పద్మ, భార్గవి పాల్గొన్నారు.

వెంకటేశ్వరరావు పనితనం అభినందనీయం



తెనాలి టౌన్: వృత్తిలో నైపుణ్యాన్ని ప్రదర్శించి రాష్ట్రస్థాయి గుర్తింపు తెచ్చుకున్న తెనాలి వెంకటేశ్వరరావు అభినందనీయులని ఏపీ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు పేర్కొన్నారు. శనివారం తెనాలి వచ్చిన ఆయన వెంకటేశ్వరరావును దుశ్శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు. సినీ,రాజకీయ ప్రముఖులకు రాజారావు పాదరక్షలు తయారు చేసి వారి మన్ననలు పొందినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ప్రత్యేక విధానంలో పాదరక్షలు తయారు చేసి వారి ప్రేమాభిమానాలు పొందినట్లు చెప్పారు. వెంకటేశ్వరరావు వృత్తిలో అద్భుతమైన నైపుణ్యం ప్రదర్శిస్తారని వివరించారు. కార్యక్రమంలో బుల్లా సుధీర్, కొండేటి ప్రసాద్, పత్రా నవీన్, సన్ని పోగు జాన్ పాల్గొన్నారు.

ఆరో రోజుకు చేరిన మహిళా ఉద్యోగి నిరాహార దీక్ష

తెనాలి రూరల్: తెనాలి టెలిఫోన్ ఎక్స్‌చేంజ్ ఆవరణలో కస్టమర్ సర్వీస్ సెంటర్‌ను ప్రైవేటు ఏజెన్సీకి అప్పజెప్పడాన్ని నిరసిస్తూ తెనాలి టెలికాం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కె. పద్మావతి చేపట్టిన నిరసన శనివారం ఆరో రోజుకు చేరింది. ప్రైవేటు ఏజెన్సీ వాళ్లు ఎక్స్‌చేంజ్ ఖాళీ చేసి బయట సర్వీస్ సెంటర్‌ను ఏర్పాటు చేసుకోవాలని, అందుకు సంబంధించి లిఖిత పూర్వకంగా హామీ ఇస్తే తాను దీక్ష విరమిస్తానని పద్మావతి ఇప్పటికే స్పష్టం చేశారు. అందుకు ఉన్నతాధికారులు గురువారం సుముఖత వ్యక్తం చేశారు. అయితే, శనివారం అధికారులు ఆమె సస్పెండ్ అయ్యిందని, సంస్థకు ఆమెకు సంబంధం లేదని, నిరసన విరమించి వెళ్లాలని మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. తనకు సస్పెండ్ చేసినట్టు ఏ విధమైన పత్రం అందలేదని, ప్రైవేటు ఏజెన్సీని ఎక్స్‌చేంజ్ ఆవరణ నుంచి బయటకు పంపే వరకు తన దీక్ష కొనసాగుతుందని పద్మావతి స్పష్టం చేశారు.

కాపుల అభివృద్ధి, సంక్షేమానికి కృషి



దుగ్గిరాల: పేద కాపు మహిళల వివాహానికి పెళ్లి కానుక పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టాలని ప్రజా కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు ఎ.అంజిబాబు డిమాండ్ చేశారు. శనివారం ఈమనిలో ఏర్పాటు చేసిన సమావేశంలో దుగ్గిరాల మండల కాపు నాడు అధ్యక్షుడిగా ఎన్నికైన వెలివెల కృష్ణారావుకు నియామక పత్రం అందించి మాట్లాడారు. కాపులంతా ఐక్యంగా ఉండాలని తెలిపారు. ఈమనిలో కాపు కల్యాణ మండపాన్ని ప్రభుత్వం నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో ఆళ్లమల్ల సుబ్రహ్మణ్యం, కరుణశ్రీ, జ్యోతి రామిరెడ్డి, ఆదిత్య, కిరణ్ పాల్గొన్నారు.

కృష్ణం వందే జగద్గురుం..!

- శ్రీకృష్ణుని గీతా ఉపదేశాల మార్గదర్శకత్వమే ప్రేరణ
- కృష్ణాష్టమి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్



అన్నదానాన్ని ప్రారంభిస్తున్న శివకుమార్

తెనాలి: శ్రీకృష్ణాష్టమి పర్వదినం మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిరూపమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తెనాలి నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. ధర్మానికి, న్యాయానికి అండగా నిలిచిన యోగేశ్వరుడు శ్రీకృష్ణుడి జన్మదినమే శ్రీకృష్ణాష్టమిగా గుర్తుశారు. గీతా ఉపదేశాలతో ఆయన ఇచ్చిన మార్గదర్శకత్వం నేటికీ మనకు ప్రేరణగా చెప్పారు. పట్టణ నాజరుపేటలోని శ్రీకృష్ణ మందిరంలో పార్టీ సీనియర్ నాయకుడు తాడిబోయిన రమేష్, మిత్ర మండలి ఆధ్వర్యంలో జరిగిన శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో శివకుమార్ పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని, పూజల్లో పాల్గొన్నారు. శ్రీ కృష్ణుడు చాటిన నిష్కామకర్మ, సమానత్వం, సత్యం, ధర్మం మన జీవనవిధానంగా అవలంబించాలనేది ఈ పర్వదినం మనందరికీ గుర్తు చేస్తుందని చెప్పారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, నైతిక విలువలు నిలవాలనీ, మన దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ఈ పుణ్యక్షణంలో మనందరం సంకల్పం తీసుకుందామని చెప్పారు. అనంతరం అన్న ప్రసాద వితరణను ప్రారంభించారు. తాడిబోయిన బుజ్జి, కౌన్సిలరు తోట రఘురామ్, తోట శ్రీకాంత్, వీరయ్య పర్యవేక్షణలో జరిగిన వేడుకల్లో డాక్టర్ తాడిబోయిన అవినాష్, పార్టీ పట్టణ అధ్యక్షుడు దేసు శ్రీనివాసరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ గుంటూరు కోటేశ్వరరావు, కౌన్సిలర్లు తాడిబోయిన రామయ్య, పేరం సంజీవరెడ్డి, ఆవుల కోటయ్య, కఠారి హరీష్, డి.మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.


కొల్లిపరలో..

మండలంలోని పలు గ్రామాల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రాధాకృష్ణ ఆలయాలు భక్తులతో కళకళలాడాయి. పిల్లలను బాలకృష్ణులుగా, వెన్న దొంగగా, గోపికలుగా,



తెనాలి రైల్వేస్టేషన్ రోడ్డులో ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలు

రాధాకృష్ణులుగా తల్లిదండ్రులు అలంకరించారు. ఆలయాల్లో పిల్లల సందడి చూసి మురిసిపోయారు. పలు దేవాలయాల్లో శ్రీ కృష్ణుని లీలలపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తూములూరులో యాదవులు శ్రీకృష్ణుడి విగ్రహాలను మండపాల్లో కొలువు దీర్చి, పూజలు చేశారు.



ఇస్కాన్ మందిరంలో పూజలు

సాయంత్రం తూములూరు, వల్లభాపురం, మున్నంగి, కొల్లివర, అత్తోట, యాదవ పాలెం గ్రామాల్లో ఉట్టి కొట్టేందుకు యువత పోటీపడ్డారు. బాలకృష్ణుడి వేషధారణలో ఉన్న చిన్నారులతో సెల్ఫీలు తీసుకునేందుకు పలువురు ఆసక్తి కనబరిచారు.

వాడవాడలా వేడుకలు

తెనాలి టౌన్: ఆంధ్రా ప్యారిస్ తెనాలిలో శనివారం ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు వాడవాడలా నిర్వహించారు. విద్యుత్ దీపాలతో శ్రీకృష్ణ మందిరాలను సుందరంగా అలంకరించారు. పెద్దసంఖ్యలో భక్తులు శ్రీకృష్ణ భగవానుడిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పలు దేవాలయాల వద్ద అన్నదానం, ఉట్టి కొట్టే కార్యక్రమాలు సందడిగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి.

- నాజర్‌పేటలోని ఇస్కాన్ దేవాలయంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు సింహ గౌరదాస్ ఆధ్వర్యంలో వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. ఇస్కాన్ భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని, పూజాధికాలు నిర్వహించారు.
- రైల్వేస్టేషన్ రోడ్డులోని శ్రీకృష్ణ మందిరం వద్ద కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయం నుంచి రైల్వేస్టేషన్ వంతెన వరకు ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలు, శ్రీకృష్ణుని ఆకృతి పట్టణ ప్రజలను ఆకట్టుకుంది. వైఎస్సార్ సీపీ కో–ఆప్షన్ సభ్యుడు బచ్చనబోయిన శ్రీనివాసరావు, బీసీ నాయకులు మేడిబోయిన గంగా యాదవ్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుక వైభవంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.
- రూరల్ మండలం గుడివాడలోని శ్రీకృష్ణ మందిరం వద్ద దానబోయిన ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు. గత 29 సంవత్సరాలుగా మందిరం వద్ద కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు ప్రసాద్ యాదవ్ తెలిపారు.
- నాజర్‌పేటలోని భట్టావారి వీధిలో గల శ్రీకృష్ణ మందిరం వద్ద దేశబోయిన చక్రవర్తి, దేశబోయిన విజయలక్ష్మి, సాదం వెంకటబాలకృష్ణ, విజయలక్ష్మి, సోలా శంకర్, అనుపమ ఆధ్వర్యంలో జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.
- స్థానిక గంగానమ్మపేటలోని శ్రీకృష్ణ మందిరం వద్ద కృష్ణాష్టమి వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఏర్పాట్లను సమాధి బాలకృష్ణ, మహేష్, ఆరాధ్యుల శివ పర్యవేక్షించారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

తెనాలి టౌన్: స్థానిక గంగానమ్మపేటలోని శ్రీకృష్ణ మందిరం వద్ద శనివారం రాత్రి నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా చిన్నికృష్ణుడి వేషధారణలోని చిన్నారి హావభావాలు అందరిని ఆకట్టుకున్నాయి. వెన్నదొంగలిస్తున్న కృష్ణుడి వేషధారణ చూసి అందరూ ముగ్ధులయ్యారు.



చిన్నికృష్ణుడి వేషధారణలో ఆకట్టుకున్న చిన్నారి



రైల్వేస్టేషన్ రోడ్డులోని మందిరంలో శివకుమార్ పూజలు



నృత్య ప్రదర్శనలో చిన్నారులు



నాజర్‌పేటలో అన్నదానం

చిరస్మరణీయుడు సర్దార్ గౌతు లచ్చన్న

తెనాలి: భారత దేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తరువాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న చిరస్మరణీయులని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం తెనాలి నియోజకవర్గం అధ్యక్షుడు జొన్నాదుల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక రామలింగేశ్వర పేటలోని బీసీ సంఘం కార్యాలయంలో శనివారం లచ్చన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గాంధీజీ పిలుపుతో స్వాతంత్య్ర ఉద్యమంలోకి లచ్చన్న వచ్చారని తెలిపారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు 40 రోజుల జైలు జీవితం గడిపారని చెప్పారు. స్వతంత్రం సాధించేంత వరకు వివాహం చేసుకోనని శపథం చేసి, 37వ ఏట వివాహం చేసుకున్నారని తెలిపారు. స్వాతంత్రోద్యమ నాయకునిగా, శాసన



గౌతు లచ్చన్న చిత్రపటానికి పుష్పాంజలి

సభ్యునిగా, మంత్రిగా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారని, నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీసీ నాయకులు జొన్నాదుల శివరామకృష్ణ, వంగర సత్యనారాయణ, కటికం అచ్చయ్య, రమేష్, మురళి, ములికి జయకృష్ణ పాల్గొన్నారు.

దాతల సేవా నిరతి అభినందనీయం

తెనాలి టౌన్: నిరుపేద బాలబాలికలకు ఆర్థికసాయం అందించిన దాతల సేవా నిరతి అభినందనీయమని జీడీసీసీ బ్యాంకు మాజీ డైరెక్టర్ కావూరి చంద్రమోహన్ కొనియాడారు. గుడివాడ పంచాయతీ కార్యాలయంలో శనివారం సర్పంచ్ యడ్లపాటి రాకేష్‌ను గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. పేద కుటుంబాలకు చెందిన తొమ్మిది మంది బాలబాలికలకు దాతల సహకారంతో సర్పంచ్ రాకేష్ రూ.10వేలు చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన్ను దుశ్శాలువాతో సత్కరించారు. సహకరించిన దాతలకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిశోర్,



సర్పంచ్ రాజేష్‌ను సత్కరిస్తున్న గ్రామస్తులు

కె.రాజ్యలక్ష్మి, కార్తిక్, రవీంద్రనాథ్ చౌదరి, వెంకట చంద్రశేఖర్, జి.సాగరిక, పి.వెంకటేశ్వరరావు, రవికిశోర్, శ్రీనివాసరావు, మాతాంగి రత్నం, కంచర్ల వీరయ్య, సంధ్యారాణి, తేజ, క్రాంతి, ఐశ్వర్య, శ్రీవల్లి పాల్గొన్నారు.

మాజీ ప్రధాని వాజ్‌పేయికి ఘన నివాళి

తెనాలి టౌన్: భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి వర్ధంతిని శనివారం పట్టణ, రూరల్ పరిధిలో బీజేపీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. స్థానిక శివాజీచౌక్‌లో పార్టీ నాయకులు అడపా సంపత్‌రాయుడు ఆధ్వర్యంలో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నేతలు సీహెచ్.విజయభాస్కర్‌రెడ్డి, బిట్రా కనకదుర్గ, కె.శ్రీనివాస్, ఎస్.రవీంద్ర, అడుసుమల్లి సుధాకర్, దేవరాజు, పి.గోపి, కుశల్‌రాజ్ జైన్, కె.శ్రీనివాస్, కామేశ్వరరావు, శంకరరావు, సాయి, హనుమంతరావు, సాయిగుప్తా, సందీప్ ఉన్నారు.

- రూరల్ మండలం అంగలకుదురులో పార్టీ మండల అధ్యక్షుడు కడియాల నందకిషోర్ ఆధ్వర్యంలో వాజ్‌పేయి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తెనాలి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కె.వాసుదేవనాయుడు పాల్గొని వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశాభివృద్ధిలో వాజ్‌పేయి పాత్రను వివరించారు. కార్యక్ర



శివాజీ చౌక్‌లో నివాళులర్పిస్తున్న నేతలు

మంలో నేతలు కనగాల సత్యం, డి.జార్జి, ఎం.వీరయ్య, కొత్తపల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

- రూరల్ మండలం నందివెలుగులో శనివారం వాజ్‌పేయి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పార్టీ కిసాన్‌మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు తోటకూర కోటేశ్వరరావు వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నేతలేఉ శాఖమూరి శంకరరావు, కె.రామస్వామి, పి.రామారావు, కె.శ్రీనివాసరావు,సుబ్బయ్య పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

దుగ్గిరాల: అధిక వర్షాల వల్ల వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లిందని, ఎకరాకు రైతుకు రూ.15 వేలు ప్రభుత్వం అందించాలని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. కౌలు రైతు సంఘం బృందం శనివారం దుగ్గిరాల మండలంలోని పెనుమూలి, మంచికలపూడి, పెదకొండూరు, గ్రామాల్లో పర్యటించింది. అజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో వరి వెద పద్ధతిలో వేయడం వల్ల అకాల వర్షాలకు సుమారు లక్ష ఎకరాల్లో నష్టం వాటిల్లిందన్నారు. మురుగు నీటి కాలువల్లో తూటి కాడ, గుర్రపు డెక్క సరిగా తొలగించకపోవడం ద్వారా పారుదల లేక పంట నీటి మునిగిందని తెలిపారు. ప్రభుత్వం హడావుడిగా కాకుండా, శాశ్వతంగా పరిష్కరించే విధంగా కాలువలను మెరుగు పరచాలని ఆయన కోరారు. రైతు మరల పంట వేయడానికి ఎకరాకు రూ.15 వేలు



నీట మునిగిన పొలాలను పరిశీలిస్తున్న నేతలు

తగ్గకుండా సహాయం చేసి ఆదుకోవాలన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించాలని ఈనెల 18న మండల కేంద్రాల్లో జరగనున్న ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మన్నవ నాగమల్లేశ్వరరావు, వై.బ్రహ్మేశ్వర రావు, ఎం.శివ సాంబిరెడ్డి, ఎం.భావన్నారాయణ, అమ్మిరెడ్డి, అంజిరెడ్డి, బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

మంగళగిరి: ఎరువులు, పురుగు మందులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు నాయుడు తెలిపారు. శనివారం మంగళగిరి మార్కెట్ యార్డును సందర్శించారు. అక్కడ ఉన్న గొడౌన్‌లోని ఎరువులను పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రైతులకు సీజన్‌లో అన్ని రకాల విత్తనాలు, ఎరువులు సక్రమంగా అందేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎమ్మార్పీకంటే అధికంగా విక్రయించినా, యూరియాను బ్లాక్ చేసి రైతులను ఇబ్బంది పెడితే చట్టప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట జిల్లా కో–ఆపరేటివ్ ఆఫీసర్ రామారావు, డీసీఎంఎస్ బీఎం హరిగోపాల్, మేనేజర్ శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ అధికారులు ఉన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలందించాలి

డీఎల్‌పీఓ కె.శ్రీనివాసులు



ఫిరంగిపురం: సచివాలయ సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలందించాలని డీఎల్‌పీఓ కె.శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని మేరికపూడి, మునగపాడు, పొనుగుపాడు, బేతపూడి, నుదురుపాడు, ఫిరంగిపురం గ్రామాల్లో గత నాలుగురోజులుగా సచివాలయ సిబ్బంది నిర్వహిస్తున్న స్వామిత్వ సేవలను శనివారం డీఎల్‌పీఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి కొలుతలు తీసుకుని పూర్తిగా యాప్‌లో అప్‌లోడు చేస్తారని చెప్పారు. తరువాత వారికి ఒక కార్డును అందజేస్తారన్నారు. దాని ద్వారా ఆ ఇంటి యజమాని బ్యాంకు లోను తీసుకునేందుకు, మరొకరికి ట్రాన్స్‌ఫర్ చేసేందుకు లేదా అవసరం నిమిత్తం అమ్ముకునేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. దాని ద్వారా వారికి తమ ఆస్తి వివరాలు తెలియజేసే గుర్తింపు కార్డును కూడా ప్రభుత్వం ద్వారా అందజేస్తారని ఆయన వివరించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ వెంకటేశ్వర్లు, ఏవో ఏకేబాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కరకట్టపై ట్రాఫిక్ జామ్

తాడేపల్లి రూరల్: తాడేపల్లి రూరల్ పరిధిలోని ఉండవల్లి, అమరావతి కరకట్టపై శనివారం ట్రాఫిక్ నిలిచిపోయింది. సంఘటనా స్థలానికి వెళ్లిన తాడేపల్లి పోలీసులు గంట సేపు



శ్రమించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. కరకట్ట వెంబడి ఉన్న ఇస్కాన్ దేవస్థానంలో శనివారం శ్రీకృష్ణాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించడంతో విజయవాడ పరిసర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా వివిధ వాహనాల ద్వారా తరలివచ్చారు. పార్కింగ్ సౌకర్యం లేకపోవడంతో కరకట్ట వెంబడి వాహనాలు నిలపడంతో ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఎస్ఐ స్వామి సంఘటనా స్థలానికి వెళ్లి రోడ్డుపై అడ్డంగా పెట్టిన వాహనాలను తీయించడంతో గంట తరువాత వాహనాల రాకపోకలు సాగాయి.

పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి

మంత్రి నాదెండ్ల మనోహర్

తెనాలి టౌన్: నియోజకవర్గంలో పశువుల పెంపకం, పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి చేయాలని పశు సంవర్ధక శాఖ అధికారులకు రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. శనివారం స్థానిక నాజర్‌పేటలోని గోశాలను ఆయన సందర్శించారు. పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ గోగినేని నరేంద్రబాబు, డాక్టర్ నాగిరెడ్డి, పశు వైద్యాధికారి కె.బసవపున్నయ్యతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా పాడి పరిశ్రమ కుంటుపడుతోందని తెలిపారు. పశువుల పెంపకం, సంతతి బాగా తగ్గిపోయిందని పేర్కొన్నారు. గ్రామాల్లో రైతులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి పశు సంతతికి కృషి చేయాలని చెప్పారు. ప్రభుత్వం పశువుల పెంపకంపై, పాడి పరిశ్రమ అభివృద్ధికి ఇస్తున్న రాయితీలు, రుణ సదుపాయాలను వివరించాలని సూచించారు. మొబైల్ అంబులెన్స్ ద్వారా చేస్తున్న కార్యక్రమాలను ఆరా తీశారు. వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి పశు సంతతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న మంత్రి

తెనాలి అర్బన్: స్థానిక నాజర్‌పేటలోని శ్రీ గోపాలకృష్ణ ఆలయం వద్ద శనివారం నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. శ్రీకృష్ణుడికి పూజలు చేశారు. అనంతరం అన్నదానాన్ని ఆయన ప్రారంభించారు. గంగానమ్మపేటలోని శ్రీ కృష్ణ భక్త బృందం నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లో ఆయన పాల్గొని, పూజలు చేశారు. శ్రీకృష్ణుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ తోట రఘురామ్, నిర్వాహకులు తాడిబోయిన రమేష్, బండి చైతన్య, హరిదాసు గౌరిశంకర్, తోట దుర్గాప్రసాద్, అమ్మిశెట్టి హరి, తోట వంశీ, తోట శ్రీకాంత్ పాల్గొన్నారు.

శంకరరావు చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

తెనాలి టౌన్: రూరల్ మండలం కంచర్లపాలెంలో శనివారం చుక్కపల్లి శంకరరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యం, మెగా జనరల్ మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. రాష్ట్ర ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. చుక్కపల్లి శంకరరావు జయంతిని పురస్కరించుకుని గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చుక్కపల్లి రమేష్, సురేష్, ఆకాష్, అవినాష్, ప్రమోద్, గ్రామస్తులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న మంత్రి మనోహర్

సీఎంఆర్ఎఫ్ చెక్కులతో పేదలకు ఆరోగ్య భరోసా

తెనాలి అర్బన్: పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు ఆరోగ్య భరోసాను కల్పిస్తున్నాయని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. బోసు రోడ్డులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ వివిధ వైద్యశాలలో చికిత్స పొందిన 27 మందికి రూ.27,29,948 విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు తెనాలి నియోజకవర్గ పరిధిలో 242 మందికి రూ.3.04కోట్ల విలువ చేసే చెక్కులను పంపిణీ చేసినట్లు ఆయన వెల్లడించారు.

హామీలు అమలు చేయాలి

తాడేపల్లి రూరల్: ఎన్నికలకు ముందు నారా లోకేష్ కార్మికులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సీఐటీయూ నాయకుడు వేముల దుర్గారావు డిమాండ్ చేశారు. శనివారం తాడేపల్లి పట్టణ పరిధిలోని బ్రహ్మానందపురంలో ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు నిర్వహిస్తున్న దీక్షలను యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్, ఆదినారాయణలతో కలసి సందర్శించి కార్మికులకు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఈ ప్రాంతంలో పర్యటించిన నారా లోకేష్ తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కార్మికుల సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయినా, ఇంతవరకు దాన్ని నెరవేర్చలేదని



కార్మికులకు మద్దతు తెలుపుతున్న వేముల దుర్గారావు, కూరపాటి స్టీవెన్

తెలిపారు. కార్యక్రమంలో కార్మికులు రమాదేవి, శారమ్మ, దుర్గా భవాని, నాగమల్లేశ్వరి, ఇమాంబీ, నరసింహారావు, సుబ్బారావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.